ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet Edition
బుధవారం 20 నవంబరు 2024
www.prajaaswaramdaily.com
4 pm

# ఫార్మా కంపెనీలో అగ్ని ప్రమాదం

## ఒకరి మృతి, ముగ్గురికి తీవ్రగాయాలు

### బాయిలర్ శుభ్రం చేస్తుండగా ఘటన

హైదరాబాద్ : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని అరోరా ఫార్మా కంపెనీ రియాక్టర్‌లో రసాయన ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కార్మికుడు అనిల్ (40) మృతి చెందారు. మరో ముగ్గురు కార్మికులు గోపి, శ్రీనివాస్, బలరామ్‌నకు తీవ్ర గాయాలయ్యాయి బాయిలర్ శుభ్రం చేస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. గాయపడిన కార్మికులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం ఉదయం జరిగితే.. మృతుడి, బాధితుల కుటుంబాలకు సంస్థ నిర్వాహకులు సమాచారం ఇవ్వలేదు. సంస్థ ముందు మృతుడి బంధువులు నిరసన వ్యక్తం చేశారు. యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని వారు ఆరోపించారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

# రా.. రుణమాఫీ లెక్కలు తీద్దాం

## 11 నెలల్లో మేం 18 వేల కోట్లు మాఫీ చేశాం

## మా కార్యకర్తలు వద్ద నొప్పికి మందు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుస్తుంది

## అసెంబ్లీకి రా.. కేసీఆర్..

## వేములవాడ బహిరంగ సభ లో సీఎం రేవంత్



### గత ప్రభుత్వం చేసేందేమీ లేదు : మంత్రి తుమ్మల

రాజన్న పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేస్తానని సీఎం అన్నారు. అన్నట్లుగానే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సిరిసిల్ల చేనేత జీవితాలతో ప్రభుత్వాలు ఆడుకున్నాయి. కేవలం పథకాలు రూపొందించారు.. మాటలతో మభ్య పెట్టాయి.

### రోల్ మోడల్ గా రెవెన్యూ చట్టం.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్

రోల్ మోడల్ గా రెవెన్యూ చట్టం రాబోతోంది. భూములన్న ఆస్వాములందరూ ధైర్యంగా ఉండండి. సీఎం నాయకత్వంలోని మన ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో పాటు చెప్పని కూడా అమలు చేస్తోంది. గత ముఖ్యమంత్రి ఇళ్లు ఇస్తామని చెప్పి ఊత్త చేయి చూపించారు. హాస్టల్ విద్యార్థులకు డైట్, మెస్ చార్జీలను పెంచింది మా ప్రభుత్వమే. నియోజకవర్గంలో 3500 ఇళ్ల మంజూరు చేస్తాం. మిడ్ మానేరు వాసులకు పునరావసం కింద 4600 ఇళ్లు మంజూరు చేస్తున్నాం. లక్ష కోట్లతో 20 లక్షల ఇళ్లు నిర్మించబోతున్నాం.

### నేతన్నలకు ఉపాధి కల్పిస్తాం మంత్రి ప్రభాకర్

వేములవాడ అన్నదాన సత్రానికి ప్రభుత్వం రూ. 35 కోట్లు ఇచ్చింది. గత ప్రభుత్వాలు వాగ్దానాలకే పరిమితం అయ్యాయి. మన తెలంగాణ ప్రజల ప్రభుత్వం ఈ వేములవాడకు అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తోంది. రాబోయే కాలంలో నేతన్నల ఉపాధిని కల్పిస్తాం.

### వెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు మంత్రి శ్రీధర్ బాబు

వేములవాడ రాజన్న పుణ్యక్షేత్రం అభివృద్ధి చేస్తామని పీసీసీ హోదాలో వచ్చి రేవంత్ హామీ ఇచ్చారు. ఈరోజు ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ అభివృద్ధి పనులను ప్రారంభించారు. అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం. ఉమ్మడి జిల్లాలో ప్రతి ఎకరం సాగులోకి తీసుకొస్తాం. ఐటీ కాలేజీ, జూనియర్ కాలేజీ, ఆర్ అండ్ ఆర్ తదితర కార్యక్రమాలకు వెయ్యి కోట్లతో అభివృద్ధి చేస్తోంది.

### అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యం పీపీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్

గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి చాలా తేడా ఉంది. నిధులు, నీరు, నియామకాల పేరిట దోపిడీకి గురయ్యాం. 11 నెలల్లో 50 వేల ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వం మాది. గత ప్రభుత్వం వాగ్దానాలు ఇచ్చింది కానీ నేరవేర్చలేదు. హైదరాబాద్ నగరం ప్రపంచ దేశాలతో పోటీపడాలని సీఎం మూసీ ప్రక్షాళన చేపట్టారు. అభివృద్ధి వికేంద్రీకరణ చేపట్టారు.

### హామీలను అమలు చేస్తున్నాం మంత్రి దామోదర రాజనర్సింహ

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకుంటుంది. కాంగ్రెస్ నమ్మేది ప్రజాస్వామ్యాన్ని స్వచ్ఛను మాత్రమే. కానీ ప్రతిపక్షం హింసను ప్రోత్సహిస్తోంది.

### రెండు నెలల్లో సూపర్ ఫైన్ బియ్యం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

రెండు నెలల్లో సూపర్ ఫైన్ బియ్యం ప్రజలకు అందిస్తాం. వేములవాడలలో వెయ్యి కోట్ల పనులు ప్రారంభోత్సవం కావడం చరిత్రలో నిలిచిపోతుంది.

దేశంలోనే ఎక్కువగా వరి పంట పండింది. కాళేశ్వరం ప్రాజెక్టు అని పచ్చి అబద్ధాలు మాట్లాడింది బీఆర్ఎస్. ఒక్క చుక్క నీరు కూడా మేడిగడ్డ, అన్నారం బ్యారేజి, సుందిళ్ల బ్యారేజి నుంచి వ్యవసాయానికి వినియోగించలేదు. రైతులను చూసి ప్రభుత్వం గర్వపడుతోంది. వ్యవసాయ , ఇరిగేషన్ శాఖలు సమర్థవంతంగా పనిచేశాయి

వేములవాడ : పాదయాత్ర సందర్భంగా కేసీఆర్ గడీయాలను కూల్చేవరకు ఆగబోనని అప్పుడు చెప్పానని వేములవాడ సభలో సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. వేములవాడను మోసం చేసిన కేసీఆర్ గద్దె దించుతానన్నారు. ఆనాడే చెప్పిను మా ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు.

వేములవాడ, సరిసిల్ల, చొప్పదండి, మిడ్ మానేరు సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఆ పోరాటాల్లో పాల్గొన్నానన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ ప్రాంతంలో వాయిదాలు పడుతున్న ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. అధికారులను సమన్వయం కనబరుస్తున్నామన్నారు. కరీంనగర్ జిల్లా ప్రజలకు మాట ఇవ్వదల్చుకున్నానన్నారు. 30 లోపు సాగు ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ సమీక్ష నిర్వహిస్తారన్నారు. ఆనాడు దేశానికి దశదిశ చూసిన పీవీ కరీంనగర్ బిడ్డ అని అన్నారు. ఉద్యమాలకు నాయకత్వం వహించిన జిల్లా కరీంనగర్ అని తెలిపారు. నాడు తెలంగాణ రాష్ట్రం ఉద్వేగాన్ని అర్థం చేసుకుని సోనియా గాంధీ రాష్ట్రం ఇచ్చారన్నారు. లోక్ సభలో కొట్లాడితే తెలంగాణ బిల్లు ఆమోదం జరిగిందన్నారు. పార్టీ నష్టం పోయినా.. కేంద్రంలో అధికారం పోతుందని తెలిసినా ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్రం ఇచ్చారన్నారు. గర్వపడే రోజులు వచ్చాయి అంటే సోనియా గాంధీ వల్లే నని అన్నారు. కాంగ్రస్ మాట ఇస్తే.. ఎంత దూరమైన పోతుందన్నారు.

### బండి.. అభివృద్ధి గురించి పార్లమెంట్ లో మాట్లాడారా?

బండి సంజయ్ .. ఎంపీ అయిన తర్వాత ఎప్పుడైనా అభివృద్ధి గురించి పార్లమెంట్ లో మాట్లాడారా?అని అడిగారు. బీఆర్ఎస్ ఎంపీలు కూడా ఏం చేయలేక పోయారన్నారు. పదేళ్లలో 7 లక్షల కోట్ల అప్పులను గత ప్రభుత్వం చేసిందన్నారు. కేసీఆర్ 20 లక్షల కోట్లు ఖర్చు చేశాడన్నారు. కానీ

వేములవాడ రాజన్నకు అభివృద్ధి చేయలేకపోయారని దుయ్యబట్టారు. గల్ఫ్ కార్మికులను ఆదుకోవాలని గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేస్తానన్నారు. వారి పిల్లలకు మంచి భవిష్యత్ ఇవ్వాలన్నారు.

### కేసీఆర్ అసెంబ్లీకి.. రా

కేసీఆర్ ఫాం హౌస్ లో పడుకుంటున్నాడన్నారు. అధికారం పోయిందని.. పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చారన్నారు. వేషాలు చూస్తుంటే మైండ్ కూడా పోయిందనిపిస్తోందన్నారు. ఆయన హయాంలో తెలంగాణ రైతుల ఆత్మహత్యల్లో రెండోస్థానంలో ఉందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో 11 వేల కోట్లు రైతుల రుణమాఫీ చేసిందన్నారు. తమ ప్రభుత్వం 25 రోజుల్లో 18 వేలకు రుణమాఫీ చేసిందన్నారు. తండ్రి కొడుకు అల్లుడు ఇప్పుడు కాంగ్రెస్ పై ఏమైనా కూడా మాట్లాడారన్నారు. నువ్వు దిగిపో అంటున్నారు.. పదేళ్లు మీరు ఏం చేశారని ప్రశ్నించారు. నొప్పికి మందు మా కార్యకర్తలు వద్ద ఉంది. . స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుస్తుందన్నారు.

### హరీశ్ లెక్కలు చెప్పాల్సిందే..

పదేళ్లలో రైతు రుణమాఫి లెక్కలు తీద్దాం.. మొదటి, రెండో విడత ఎంతనే తెలుస్తుంది. రా అసెంబ్లీకి చర్చిద్దాం. పదేళ్ల పాలనలో మీరు ప్రతి సంవత్సరంలో ఎన్నివేల ఉద్యోగాలు ఇచ్చారు. మేం 11 నెలల కాలంలో 50 వేలు ఇచ్చాం. ఎల్బీ స్టేడియంలో ఈ విషయమై చర్చిద్దాం. ఒక్క తల తక్కువైతే క్షమాపణ చెబుతా.

ఉమ్మడి ఆంధ్రలోను ఇంత వడ్లు పంట పండలేదు. వరిలో దేశంలోనే అత్యధికంగా పండించారు రైతులు. ప్రాజెక్టు కోసం సేకరించిన భూములు హరీశ్ పేరిట మార్చుకున్నారు. త్వరలో ఆయన లెక్కలు చెప్పాల్సిందేన్నారు. కుట్రలు చేస్తే కేసీఆర్ ఊచలు లెక్కలు బెడతావువని హెచ్చరించారు